— మహోవాది హనుమంతరాయలు

చూసి వెల్లిండా భయకంపితురాలై గజగజ వణికి పోయింది. 'కేవ్' మన్న కేకతో ఆ హాలు ప్రతి ధ్వనించింది.

అతిథులంతా సంగీతం మత్తులోంచి బయట పడి అయోమయంగా చూడసాగారు. డాన్సర్స్, డాన్స్ ఆపేశారు. కాని వీటన్నిటితో సంబంధం లేకుండా, ఆడదుస్తుల్లో ఉన్న ఒక అస్థిపంజరం నృత్యం కొనసాగిస్తూనే ఉంది. ఈ అస్థిపంజరాన్ని చూసే 'వెల్లిండా' మొదట్లో నృత్యం చేస్తున్న స్త్రీగా భ్రమపడింది. తమకు తెలియకుండానే తమ మధ్య జరుగుతున్న విచిత్ర సంఘటనకు భయప నికి గట్టిగా అదిలించాడు. కాని అది ఒక్క అడుగు కూడా ముందుకు వేయక మొరాయించింది. కింగ్‌లో సహనం నశించింది. ఆవేశంతో అతడు గుర్రాన్ని కొరడాతో కొట్టసాగాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక గుర్రం అస్తవ్యస్తంగా పరుగెత్తి, పక్కనే ఉన్న లోయలోకి దూకేసింది. రాజ పరివారం లోయలోకి దిగి చూసేసరికి, ఎముకల కుప్పగా మారిన కింగ్ అలెగ్జాండర్ మృతదేహం కనిపించింది. కింగ్‌కు రెండుసార్లు తారసపడి, అతడి మరణానికి కారణమైన అస్థిపంజరాన్ని అతడి మొదటి భార్యగా అందరూ భావించారు.

డిన అతిథులు హాలు విడిచి చెల్లాచెదురుగా పారిపోసాగారు. వాద్యకారులు, డాన్సర్స్ కూడా వారిని అనుసరించారు.

కింగ్, అతడి నూతన వధువు 'యోలాడే' భయంతో భూమికి అతుక్కుపోయినట్లుగా అయిపోయారు. పారిపోవాలనే తలంపు వారికి కలిగినా, పాదాలు సహకరించటంలేదు. అస్థిపంజరం ధరించిన కిరీటం మహారాణిదిగా గుర్తించింది 'యోలాడే'. దాంతో అస్థిపంజరం ఎవరో ఆమె ఊహించగలిగింది. కాని అస్థిపంజరం ఎవరి పట్ల ఆసక్తి చూపించలేదు. దాని లక్ష్యం ఒక్కటే. వేగంగా అది ముందుకు వచ్చి, కింగ్ ముఖాన్ని బలంగా ఢీకొట్టింది. భయంతో కింగ్ అలెగ్జాండర్ గావు కేకలు పెట్టాడు. కాని అస్థిపంజరం శాంతించక పదే పదే అతడి తలమీద, బుగ్గల మీద ఢీకొట్టి గాయపరిచింది. బాధతో, భయంతో కింగ్ చేసిన ఆర్తనాదాలు ఆ హాలంతా ప్రతి ధ్వనించాయి. కింగ్ అంగరక్షకులు అతడ్ని కాపాడటానికి పరుగెత్తుకుంటూ వచ్చారు. వాళ్ళు కింగ్ చుట్టూ రక్షణవలయం ఏర్పరచేలోపల అస్థిపంజరం గాలిలో మాయమైంది. పెండ్లి వేడుకలు, భయోత్పాతంలో, తొక్కిసలాటలో అర్థాంతరంగా ఆగిపోయాయి.

ఈ సంఘటన జరిగిన ఐదు నెలల తరువాత...

అది 1286వ సంవత్సరం మార్చి నెల...

కింగ్ అలెగ్జాండర్ తన గుర్రం మీద కింగ్‌హోర్న్ హిల్‌కు స్వారీ అయి వెళుతున్నాడు. అతడి వెంట అతడి పరివారం గుర్రాల మీద అనుసరిస్తున్నారు. సడన్‌గా అతడి గుర్రం దేన్నో చూసి విపరీతంగా భయపడింది. కింగ్ వెంట ఉన్న పరివారం వెంటనే గుర్రాన్ని సమీపించేసరికి, దాని ఎదురుగా నిలిచి ఉన్న అస్థిపంజరం కనిపించింది. వాళ్ళందరినీ చూసి అది వెంటనే మాయమైపోయింది. కింగ్ గుర్రాన్ని ముందుకు నడిపించటా ●

## మినీకథ భేషజం

తమ కాలనీ నుండి వెళుతున్న నలుగురు స్టూడెంట్స్ కుర్రాళ్ళను చూసి, వాళ్ళ దగ్గర తన ఇంగ్లీషు భాష ప్రావీణ్యం చూపెట్టాలని తహతహలాడుతూ ఇలా మొదలెట్టింది, ఓ ప్రౌఢ.

"ఇదిగో ఇటు చూడండి. మిమ్మల్నే ఓ! కాలేజీ స్టూడెంట్స్! అంది వయ్యారంగా.

ఆశగా, ఆశ్చర్యంతో ఆ నలుగురు కుర్రకారు ఆమెవంక, ఆ ఇంటికున్న టూలెట్ బోర్డువంక చూసారు.

అంతే—

ఆ ప్రౌఢ "ఇలా చూడండీ—

"ఓ... లేడిస్ అండ్ జంటిల్ మ్యాన్స్...

మావారు...

వర్కింగు ఇన్ గవర్నమెంటూ!...

నా కూతురు స్టడియింగు ఇన్ కాన్వెంటూ!

మా అబ్బాయి రోజు ఈటింగు ఒన్ పిప్పరమెంటూ!...

నేను ఈ కాలనీ లేడీస్‌కి కరస్పాండెంటూ!...

అవునూ మీరందరే డిపార్టమెంటూ?...

యూ వాంట్ మై టాయిలెట్టూ?" దీర్ఘం తీసిందా ప్రౌఢ.

ఈ అనుకోని గాలిదుమారానికి ఖంగుతిన్న ఆ కాలేజీ స్టూడెంట్స్ మరుక్షణం తేరుకుని ఇలా అన్నారు.

"అక్కగారు, మీ భాషా ధోరణికి, మీ వాక్చాతుర్యానికి, చకితులమై పరభాషా పీడవతో వంచితులమైన వసుంధర పురవాసులం తెలుగుభాష వారసులం.

దయచేసి మీరు చెప్పదలచింది మీ అమ్మ భాషలో చెప్పండి." కుర్రాళ్ళవంక కోపంగా, చూసిందా ప్రౌఢ.

"అదేనండి అక్కగారు, మీ మాతృభాషలో మాట్లాడండని మా ఉద్దేశ్యమంటూ" నమస్కరించారా కుర్రాళ్ళు.

— గుజ్జుల వెంకటకృష్ణారెడ్డి



## పూజాబేడీ X పామెల్లా

మాజీ మోడల్, ప్రస్తుతం జర్నలిస్టుగా మారిన పామెల్లాబోర్డ్స్ మొన్నా మధ్య బొంబాయి వచ్చినప్పుడు 'విషకన్య' పూజాబేడీని ఫొటోసెషన్ ఇమ్మని అడిగిందట! అయితే 'జో జీతా వహీ సికిందర్' తదితర చిత్రాల్లో బిజీగావున్న పూజాబేడీ ఫొటోసెషన్‌కు వెళ్ళలేక పోయింది! దాంతో పూజా గురించి చెడుగా రాస్తానని పామెల్లాబోర్డ్స్ బెదిరించింది. అసలే తలబిరుసెక్కువైన పూజాబేడీ 'నీ యిష్టం వచ్చినట్లు రాసుకో' అనేసరికి ఏం చేయాలో తెలిక బిక్కమొహం వేసిందట పామెల్లాబోర్డ్స్.